క్లుప్తంగా

కేటీఆర్‌ను కలిసిన జెడ్పీ మాజీ చైర్మన్



నిజామాబాద్ అర్బన్ : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆదివారం జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, మాజీ మేయర్ నీతుకిరణ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి జిల్లాలో పార్టీ పరిస్థితులపై చర్చించారు. వీరి వెంట బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ ఉన్నారు.

ఆకులకొండూరులో క్రికెట్ టోర్నమెంట్



నిజామాబాద్ రూరల్ : మండలంలోని ఆకుల కొండూరులో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం నిర్వహించారు. మండల బీజేపీ కార్యదర్శి కొండూరు మధు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభించారు. యువకుల్లోని క్రీడా స్ఫూర్తి నింపడానికి పోటీల నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బీజేపీ జిల్లా నాయకులు పద్మారెడ్డి బహుమతులను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మాదిగలకు 11 శాతం వాటా కేటాయించాలి



నిజామాబాద్‌అర్బన్ : ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు 11 శాతం వాటా కేటాయించాలని మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ డిమాండ్ చేశారు. నగరంలోని పాత అంబేద్కర్ భవన్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణ కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ, అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను ప్రవేశపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డిలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాదిగ ఉద్యోగులు మందకృష్ణ వెంటే ఉంటారని అన్నారు. ఈ సమావేశంలో మాదిగ ఉద్యోగులు తెడ్డు గంగారాం, మహేష్ కుమార్, పోశెట్టి, రమేష్, వినోద్, నరేష్, దుర్గయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ దిష్టిబొమ్మ దహనం



సిరికొండ: మండల కేంద్రంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. అమెరికాలో ఉన్న భారతీయుల చేతులు, కాళ్లకు సంకెళ్లు వేసి ఇండియాకు తరలించడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయుల విషయంలో ట్రంప్ చాలా దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. ఈకార్యక్రమంలో రమేష్, దామోదర్, లింబాద్రి, కిషోర్, రమేష్, ఆశిష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామంలో భీంగల్ శివసాయి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు ప్రదీప్తి, వైద్యులు సూర్యానారాయణ, పిల్లల వైద్యులు జైపాల్, అనిల్‌కుమార్‌లు గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు. షుగర్, బీపీ పరీక్షలు చేసి రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

మట్టి రోడ్లే దిక్కు..



వినాయక్ నగర్ కాలనీలోని మట్టి రోడ్డు

- కానరాని సీసీ రోడ్ల నిర్మాణం
- పట్టించుకోని బల్దియా అధికారులు

బోధన్‌టౌన్ (బోధన్): పట్టణ శివారులో కాలనీలతో పాటు విలీన గ్రామాల్లో ఏళ్లు గడిచినా సీసీ నిర్మాణ రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో మట్టిరోడ్ల మీద ప్రయాణం కొనసాగిస్తున్నారు. పట్టణ విస్తీర్ణంతో పాటు జనాభా పెరుగుతూనే ఉంది. నూతనంగా ఏర్పాటైన కాలనీల్లో, విలీన గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడం లేదు. నూతన ఇళ్ల నిర్మాణంతో బల్దియాకు ఆదాయం సమకూరుతున్నా వసతుల కల్పనపై అధికారులు దృష్టి సారించడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గడిచిన 8 నుంచి 10 ఏళ్లలో శ్రీనివాస కాలనీ, గౌడ్స్ కాలనీ, ప్రగతినగర్, వినాయక్‌నగర్, సాయిదుర్గా, ఆర్టీసీ కాలనీ, టీచర్స్ కాలనీతో పాటు అనేక కాలనీలు ఏర్పాటయ్యాయి. వీటితో పాటు 5 ఏళ్ల క్రితం శ్రీనివాస్ క్యాంప్, నర్సాపూర్, ఆచన్‌పల్లి, చెక్కిక్యాంప్ ఫాండుఫారం గ్రామాలు మున్సిపాలిటీలో విలీనమయ్యాయి. గ్రామాలు విలీనమైన రోడ్ల పరిస్థితి మాత్రం మారలేదు.

వర్షాకాలంలో బురదమయం..

వర్షాకాలంలో పట్టణ శివారు కాలనీలతో పాటు విలీన గ్రామాల్లోని మట్టి రోడ్లపై వర్షపు నిరు నిలిచి బురదమయంగా మారుతోంది. దీంతో కాలనీవాసులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీవాసులు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని బల్దియా అధికారులకు విన్నవిస్తే, మట్టి రోడ్లలో మొరం పోసి చేతులు దులుపుకుంటున్నారు. కొన్ని చోట్ల డబ్బులు పోగుచేసుకొని కాలనీవాసులు మట్టిరోడ్లపై మొరం పోయించుకున్నారు.

రోడ్ల నిర్మాణం చేపట్టాలి

పట్టణ శివారు ప్రాంతంలో వెలసిన కాలనీల్లో ఇప్పటి వరకు సీసీ రోడ్లు, మురికి కాలువలు లేక కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా బల్దియా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి శివారు కాలనీల్లో రోడ్లతో పాటు మురికి కాలువల నిర్మాణం చేపట్టి ఇబ్బందులు తీర్చాలి.

మురుగు నీరు నిలుస్తోంది



శివారు కాలనీల్లో రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో వర్షకాలంలో నీరు నిలిచి రోడ్లపైకి చేరుతుంది. రాకపోకలకు ఇబ్బంది అవుతుంది. దీంతో పాటు దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉంటుంది.

– చందు, ఆర్టీసీ కాలనీ

మొరం పోసి వదిలేస్తున్నారు



పట్టణ శివారు కాలనీల్లో బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో వర్ష కాలంలో నీరు మ ట్టి రోడ్లపై నిలిచి బురదమయంగా మారుతున్నాయి. బ ల్దియా అధికారుల దృష్టికి తీ సుకెళితే మొరం పోసి వదిలేస్తున్నారు.

– అలోక్‌చంద్, గౌడ్స్ కాలనీ

నిర్మాణం చేపడుతాం

మున్సిపాలిటీ పరిధిలోని శివారు కాలనీల్లో రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపడుతాం. కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

– వెంకట నారాయణ, మున్సిపల్ కమిషనర్

బీజేపీ నాయకుల సంబురాలు

పెర్కిట్(ఆర్మూర్): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడాన్ని పురస్కరించుకుని ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలో ఆదివారం ఆ పార్టీ నాయకులు విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు బాణా సంచా పేల్చి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, నాయకులు బండి శ్రీహరి, దార్ల చిన్న ముత్తెన్న, బీ సురేష్, భాను చందర్, ఎస్ ముత్తెన్న, యూ చిన్నయ్య, బీ పున్నం, చిరంజీవి, సాయా రెడ్డి, ముత్తెన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఇస్సాపల్లిలో సంబురాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు

ప్రతిష్ఠాపన విగ్రహాలకు ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న నాయకులు

వర్ని : మండలంలోని కూనిపూర్ గ్రామంలో అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా ఆదివారం యజ్ఞము, హోమం, విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఆలయ ప్రారంభంతో పాటు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని చేపట్టనున్నామని నిర్వాహకులు తెలిపారు.

గుంతలు పూడ్చి వదిలేశారు



కొత్తపల్లి శివారులో పెద్ద వాగు రోడ్డు పై వేసిన ప్యాచ్‌లు

- పెద్ద వాగు రోడ్డుకు మరమ్మతులు లేనట్లేనా
- నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు

బాల్కొండ : ముప్కాల్ మండలం నల్లూర్ శివారులోని జాతీయ రహదారి 44 నుంచి పెద్ద వాగు రోడ్డుపై గుంతలను పూడ్చి వదిలేశారు. ఈరోడ్డు సుమారుగా ఏడు కిలోమీటర్ల మేర ఉంది. రోడ్ల మరమ్మతుల కోసం సాధారణ ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం రూ. 4 కోట్ల నిధులు మంజూరు చేసింది. అప్పట్లో గ్రామానికో శిలాఫలకం వేసి శంకుస్థాపనలు చేశారు. ఈరోడ్డు జాతీయ రహదారి 63, 44లను కలిపే లింకు రోడ్డుకు అనుసంధానంగా ఉంది. దీంతో ఈమార్గంలో వాహనాల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. పెద్ద వాగు రోడ్డు పై ముప్కాల్, కొత్తపల్లి శివారులో పెద్ద పెద్ద గుంతలు ఏర్పాడ్డాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్యాచ్‌లు వేసి వదిలేస్తే వర్షాకాలంలో ఇబ్బందులు తప్పవని వాహనదారులు పేర్కొంటున్నారు. ఈరోడ్డుకు నిధులు మంజూరైన పనులు ప్రారంభించడంలేదని ఆప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు మరమ్మతుల పనులను వెంటనే ప్రారంభించాలని వాహనదారులు కోరుతున్నారు.

శిథిలావస్థకు చేరిన వంతెనలు..

పెద్ద వాగు రోడ్డుపై గల వంతెనలు శిథిలావస్థకు చేరాయి. ముప్కాల్ మండలం కొత్తపల్లి శివారు, నాగంపేట్‌శివారులో వంతెనలపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పాడ్డాయి. అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కొత్త వంతెనలను నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నిధులు రాగానే పనులు ప్రారంభిస్తాం

గత ప్రభుత్వం హయాంలో శంకుస్థాపన చేసిన కొన్ని రోడ్లకు నిధులు లేకపోవడంతో ప్రస్తుతం మరమ్మతు పనులు చేపట్టడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులురాగానే పనులు ప్రారంభిస్తాం.

– నాందేవ్, డీఈ, ఆర్ అండ్ బీ, బాల్కొండ

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మాజీ కౌన్సిలర్ లిక్కి శంకర్‌ను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు



పోతంగల్ మండలం కారేగాం హైస్కూల్‌లో..



వన్నెల్ బి విద్యార్థులు..



రెంజల్ హైస్కూల్‌లో ...

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ప్రాథమిక పాఠశాల 1983–84 బ్యాచ్‌కు చెందిన ఏడో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి చేయూతనందించాలని తీర్మానించారు. అలాగే ఇటీవల కౌన్సిలర్‌గా పదవీకాలం పూర్తి చేసుకున్న తోటి విద్యార్థి లిక్కి శంకర్‌ను మిత్రులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మందాపురం సుభాష్ గౌడ్, రమణ, నాగరాజు, అల్లూరి గంగా రెడ్డి, గడ్డి శేఖర్, మోహన్, రాజేందర్, శ్రీధర్ గౌడ్, ముత్తెన్న, రాజేందర్, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కారేగాం హైస్కూల్‌లో..

రుద్రూర్ : పోతంగల్ మండలం కారేగాం హైస్కూల్‌లో ఆదివారం 2004–05 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 20ఏళ్ల తరువాత కలుసుకొని అప్యాయంగా పలుకరించుకున్నారు. అనంతరం ఆనాటి గురువులను ఘనంగా సన్మానించారు.

లక్కోర వద్ద ..

వేల్పూర్: వేల్పూర్ మండలం లక్కోర వద్ద ప్రైవేటు ఫంక్షన్‌హాలులో బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామానికి చెందిన 2007–08 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

రెంజల్‌లో..

రెంజల్(బోధన్): రెంజల్ హైస్కూల్‌లో 1999–2000 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాడు చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అంతకు ముందు పాఠశాల ఆవరణలోని సరస్వతి విగ్రహానికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంకాపూర్‌ను సందర్శించిన సిద్దిపేట ఎఫ్‌ఆర్‌వో సభ్యులు



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాన్ని సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సభ్యులు ఆదివారం సందర్శించారు. భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో ఎఫ్‌ఆర్‌వో సభ్యులు అంకాపూర్‌లో పసుపు, ఎర్రజొన్న పంటలను పరిశీలించారు. అలాగే నీటి నిలువ తొట్టెలు, విత్తన శుద్ధి కర్మాగారాల వివరాలను తెలుసుకున్నారు. ఎఫ్‌ఆర్‌వో చైర్మన్ బొంగురం యెల్లా రెడ్డి, డైరెక్టర్స్ బీ రాజి రెడ్డి, దండు శంకర్, రఘుపతి, భూం రెడ్డి, దేవి రెడ్డి, చేగూరి శంకర్, దేవయ్య, సీఈవో కనక రాజు, రమేష్, కేకే భాజన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి



మాట్లాడుతున్న గంగాధర్

వర్ని: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్ సూచించారు. ఆదివారం వర్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాయిలు, ఉపాధ్యక్షుడిగా సాయి చరణ్, సాయవ్వ, ప్రధాన కార్యదర్శిగా లింగయ్య, సహాయ కార్యదర్శిగా రేఖ, మారయ్య, కోశాధికారిగా రాజులను ఎన్నుకున్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ తదితరులున్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం మగ్గిడి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు దేశభక్తి గీతాలతో చేసిన నృత్యాలు, నాటికలు ఆకట్టుకున్నా యి. ఈ కార్యక్రమానికి ఎంఈవో రాజ గంగారాం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ప్రైవేటు కు దీటుగా వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం జమాలుద్దీన్, పిప్రి కాంప్లెక్స్ హెచ్‌ఎం వి శ్వనాథ్, జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం హరిత, పీఆర్టీయూ నాయకులు గోపాల్, అశోక్, కృష్ణారెడ్డి, బాలరాజు, గంగాధర్, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో కమ్మర్‌పల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా ఆకుల బాలకృష్ణ, ఉపాధ్యక్షుడిగా జోగ గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా చిలివేరి పవన్‌కుమార్, కోశాధికారిగా చంద్రశేఖర్‌లను ఎన్నుకున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



కమ్మర్‌పల్లి : మండల కేంద్రానికి చెందిన ఆమెడ నరేందర్‌కు మంజూరైన రూ. 60వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఆదివారం కాంగ్రెస్ నాయకులు అందించారు. కార్యక్రమంలో నాయకులు రవి, గంగారెడ్డి, బుచ్చిమల్లయ్య, నిమ్మ ప్రసాద్, పా షా, ప్రదీప్, శైలేందర్, అజార్, గణేష్ పాల్గొన్నారు.